గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ : ప్రజాపాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతున్నందునా ప్రజలందరూ సంయమనం పాటిస్తూ అధికారులు సహకరిస్తూ దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. గురువారం ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమాన్ని పట్టణంలో ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగలక్ష్మీజలందర్ రెడ్డి, నర్సిరెడ్డి, నాగమ్మ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కృష్ణ పాల్గొన్నారు.



హాలియా : ఇబ్రహీంపేటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్



త్రిపురారం : చెన్నాయి పాలెంలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ పాండమ్మ

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని 41వ వార్డు ఎన్ఎస్పీ క్యాంపులో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆయన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, వెంకటేశ్వర్లు, మాధవరావు, విష్ణు, యాకుబ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలే లక్ష్యం

త్రిపురారం : ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పాలన లక్ష్యం అని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ అన్నారు. గురువారం మండలంలోని అల్వాల పాడు, చెన్నాయి పాలెం, రూప్ల తండా, లచ్య తండా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, చెన్నాయిపాలెం సర్పంచ్ నామ రాజు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సైదయ్య, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఆర్ఐ ఝాన్సీ, మండలపద్మ, విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఒక్క దరఖాస్తుతోనే ఆరు గ్యారంటీలు

నాగార్జునసాగర్ : నందికొండలోని రెండో వార్డు లోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ రాజశేఖర్ టీం లీడర్లు మున్సిపాలిటీ కమిషనర్ ప్రభాకర్‌రెడ్డి, అగ్రికల్చర్ అధికారి సందీప్‌రెడ్డి ఉన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు

హాలియా : అనుముల మండలంలోని హజారిగూడెం, కొత్తపల్లి, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 1,2 వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని వేర్వేరుగా ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్, పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీఓ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, తహసీల్దార్ జయశ్రీలు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి 'ప్రజా పాలన'

డిండి : ప్రజా సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు ప్రజలకు సూచించారు. గురువారం మండల కేంద్రంతోపాటు నగారాదుబ్బతండా, వీరబోయనపల్లి, చెర్కుపల్లి, దేవత్‌పల్లితండాల్లో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చెర్కుపల్లి ప్రజాపాలనతో వచ్చిన దరఖాస్తులను ఆర్డీఓ శ్రీరాములు పరిశీలించారు. మండలంలోని 5గ్రామపంచాయతీల్లో మొత్తం 1522 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ ఎస్.తిర్పతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ.శ్యామ్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రభుత్వం ప్రజా పాలనలో అభయాస్తం కింద ఆరు గ్యారంటీ పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు, ప్రజాప్రతినిధులు స్వీకరించారు. గురువారం మండలంలోని గోన్యతండాతో పాటు పలు గ్రామాల్లో దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీనాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, మండల తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ మసూద్ అహ్మద్, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ, స్థానిక సర్పంచ్ పాతులోతు సైదమ్మ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గురువారం మండలంలో ప్రారంభమైంది. మొదటి రోజు మండలంలోని రంగుండ్ల, బోయగూడెం, కొంపల్లి, సుంకిశాలతండా, సీతల్‌తండాల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్, తహసీల్దార్ యాదగిరి. ఎంపీడీఓ ఖాజా అస్గర్‌అలీ, ఎంపీఓ పద్మ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

చింతపల్లి : మండల పరిధిలోని పాలెంతండా, ప్రశాంతపురితండా, జర్పులతండా, దేన్యతండా గ్రామాలలో గురువారం గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. పాలెంతండాలో 235, ప్రశాంతపురితండాలో 111, దేన్యతండాలో 118, జర్పులతండాలో 78 దరఖాస్తులను స్వీకరించినట్లు డీటీడబ్ల్యూఓ కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శంషొద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఎంపీపీ భవాని, సీడీపీఓ లావణ్యకుమారి, ఆర్ఐ యాదయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఐదు గ్యారంటీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా గురువారం గ్రామాల్లో చేపట్టిన గ్రామసభల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. 583 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ బాలరాజురెడ్డి తెలిపారు.

చందంపేట : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ నూన్వావత్ పార్వతీ కోరారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. మండలంలోని చందంపేట గ్రామపంచాయతీ పరిధిలో 110 దరఖాస్తులు, బుడ్డోనితండాలో 98 దరఖాస్తులు, మోత్యతండా 84, బిల్డింగ్‌తండా 99 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని గ్రామాలో నిర్వహించిన ప్రజా పాలనలో మొదటి రోజు గురువారం 252 మంది దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని అల్వాలపాడు గ్రామ నుంచి 75, లచ్య తండా నుంచి 52, చెన్నాయి పాలెం 55, రూప్ల తండా 70 దరఖాస్తులు ప్రజా సంక్షేమ పథకాలకు అందినట్లు అధికారులు తెలిపారు.



మిర్యాలగూడ టౌన్: రైతు వేదికలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ భార్గవ్



మిర్యాలగూడ : ఎన్ఎస్పీ క్యాంపులో మాట్లాడుతున్న పొదిల శ్రీనివాస్

వేములపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హుల నుంచి అధికారులు ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య మాట్లాడారు. మండలంలోని అన్నపరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి హాజరై దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎంపీఓ సంగీత, ఏఓ రుషేంద్రమణి, డీటీ నిర్మలాదేవి, ఎంపీటీసీ వీరయ్య, ఆయా సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో 48 వార్డుల్లో ఐదు గ్యారంటీ పథకాల కోసం వార్డు ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు గురువారం దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు 29 వేల దరఖాస్తులు ఫారాలు అందించగా కేవలం 2399 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజాపాలనపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కపోవడంతో దరఖాస్తుల ఫారాలను నింపే సమయంలో కొంత వరకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. మున్సిపాలిటీలో ఐదు గ్యారంటీ స్కీంలకు కోసం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పరిశీలించారు.

మాడుగులపల్లి : ఆరుగ్యారంటీ పథకాల దరఖాస్తులు స్వీకరణ గురువారం ప్రారంభమైంది. మండలంలోని గుండ్రవాని గూడెం, అభంగాపురం, గార్లకుంట పాలెంలో అధికారులు గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకిరించారు. అభంగాపురంలో తహసీల్దార్ జమీరొద్దీన్, గార్లకుంటపాలెంలో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, గండ్రవానిగూడెంలో ఎంపీఓ రవికుమార్ గ్రామసభలను సమన్వయం చేశారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మండల ప్రత్యేకాధికారి డీఈఓ భిక్షపతి పర్యవేక్షించారు. గండ్రవానిగూడెం, అభంగాపురంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి భద్రతను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐలు అక్తర్ అలీ, ఏఈఓలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అన్నారు.గురువారం తొలి రోజు దేవరకొండ పట్టణంలోని 20వార్డుల్లో 5 బృందాలుగా ఏర్పడి ప్రతి వార్డుకు 5కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంపోడు :ప్రజాపాలనలో భాగంగా తొలిరోజున మండలంలోని కాచారం, ఘాశీరాంతండా, సుల్తాన్‌పురం, పాశంవారిగూడెం బుడ్డరెడ్డిగూడెం గ్రామాల్లో అధికారులు ప్రజలను దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో 764 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్ తెలిపారు కాచారం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ ప్రారంభించారు.

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనలో తొలి రోజు మండలంలో 630 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ ఆజ్మీరా దేవికా తెలిపారు. మండల కేంద్రంతో పాటు బాలాజీనగర్, చిల్కమర్రి,అక్కంపల్లి గ్రామాల్లో తొలి రోజు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రెండో రోజు మండలంలోని అంగడిపేట, కేశంనేనిపల్లి, పుట్టంగండి, అజ్మాపురం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా అభయాస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. మండలంలోని బంటువారిగూడెం, బీకేపాడ్, బంకాపురం, ఐకేగూడెం గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, మిర్యాలగూడ డీఎల్‌పీఓ ప్రతాప్‌నాయక్, తహసీల్దార్ కృష్ణయ్య, జెడ్పీటీసీ రామేశ్వరి, సర్పంచ్‌లు రాంబాబు, రమేష్, నర్మద వెంకటరమణ, శోభసత్యనారాయణ, ఎంపీఓ రామలింగయ్య పాల్గొన్నారు.



చింతపల్లి : పాలెంతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీటీడబ్ల్యూఓ కృష్ణవేణి



మాడుగులపల్లి : గార్లకుంటపాలెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీఈఓ, ఎంపీడీఓ



నిడమనూరు : బంటువారిగూడెంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణయ్య



డిండి : చెర్కుపల్లిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

క్లుప్తంగా

రైతుబంధు నిధులు విడుదల చేయాలి

నిడమనూరు : రైతు బంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, మండలంలోని ముకుందాపురం సర్పంచ్ కేవ శంకర్ ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేవారు. నాటు వేసుకునే సమయంలో పంట పెట్టుబడి లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడ్తున్నారని రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.

మృతుడి కటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కటికర్ల లక్ష్మయ్య కుటుంబానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య, మాజీ ఎంపీపీవమంగమ్మల ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కటికర్ల లక్ష్మయ్య కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు కూరాకుల గోపి, ఆనంద్, సైదయ్య, చందర్‌రావు, శ్రీనివాస్, చెన్న కేశవులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చింతపల్లి : అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపిన ప్రకారం మండలంలోని నందిగడ్డ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో హోమంతాల పల్లి వద్ద నిఘా పెట్టగా ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జంగయ్య మృతి బాధాకరం

డిండి : మండల పరిధిలోని కందుకూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బర్పటి జంగయ్య మృతి బాధాకరమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం జంగయ్య మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయాస్తం ప్రజా పాలన దరఖాస్తుల గడువును పెంచాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్ కోరారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఆరు గ్యారంటీ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకుండానే హడావుడిగా ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అని ప్రకటించడంతో ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా ఆధార్, మీ సేవా కేంద్రాల్లో ప్రజలు కార్డుల కోసం మరింత ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు నరసింహ్మ, లక్ష్మయ్య, రాజన్న, నాగన్న, యాదయ్య, వెంకటయ్య, నాగేందర్, కృష్ణ పాల్గొన్నారు.

నిడమనూరు : ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ గడువు నెల రోజులకు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడతూ ఇచ్చిన గడువు సరిపోదన్నారు. అయన వెంట సీపీఎం మండల కార్యదర్శి కోటేష్, కోమండ్ల గుర్వయ్య, శేఖర్, చరణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నాగార్జునసాగర్ : అక్టోబర్23న ప్రమోషన్, బదిలీపై వెళ్లిన ప్రభుత్వ ఆదర్శ ఉన్నతపాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులను గురువారం హైలాన్‌కాలనీలోని ఆదర్శఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఇక్కడే స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శేషు ప్రమోషన్‌పై ఇదే పాఠశాలకు రాగా, రవికుమార్ ప్రమోషన్‌పై భువనగిరిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా వెళ్లారు. తావుర్యా, రమణలు బదిలీపై వెళ్లారు. బదిలీపై ఈ పాఠశాలకు వచ్చిన రాజబాబు, శ్యామల, విమల, బాలాజీలను సన్మానించారు. హిల్‌కాలనీ బాలుర ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా వచ్చిన అన్వరుల్లాషరీఫ్‌తో పాటు లాలోజీ తదితరులను సన్మానించారు.

బీసీ వెల్ఫేర్ అభివృద్ధి అధికారికి..

పెద్దవూర : టీఎన్‌జీఓస్ జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అభివృద్ధి అధికారి పాల్వాయి గామయ్యను గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతిగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి బాలకృష్ణ, ఉపాధ్యాయులు కృష్ణ, సురేందర్, రామయ్య, షాహీన్‌బేగం, సంధ్యా పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నిడమనూరు : టీఎస్‌టీయూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడిగా కొమర్రాజు సైదులును ఎన్నిక చేసినట్లు సంఘం నాయకులు గురువారం ప్రకటించారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మహాసభలో కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి అంజయ్య, ఉపాధ్యక్షుడిగా అశ్వినీకుమార్, ఝాన్సీ, కోశాధికారిగా యాదగిరిరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, నలపరాజు వెంకన్న, బక్కా శ్రీనివాసచారి, విజయలక్ష్మి, చిన వెంకన్న, శ్రీనివాసరెడ్డి, రాంబాబు, సురేందర్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలి

మిర్యాలగూడ అర్బన్ : నూతన రేషన్ కార్డు ల కోసం అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అభయాస్తం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించాలని ఇతర ప్రాంతాలకు జీవనోపాధి కోసం వెళ్లిన వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రేషన్‌కార్డు దరఖాస్తు కోసం అభయాస్తం ఫార్మ్‌లో మరో కాలం కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వదూద్, జగన్, ఆశీర్వాదం, మోహన్, రామలింగయ్య, దేవిలాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని మండలంలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఈ నెల 29న అంజనపల్లి, డోంకతండా, లోక్యా తండా, సత్యంపాడు తండా, 30న అన్నారం, దుగ్గెపల్లి, మర్రిగూడెం, సత్యనారాయణ పురం, జనవరి 2న వస్రాం తండా, నీలాయి గూడెం, కంపాల పల్లి, బాబుసాయి పేట, జనవరి 3న పలుగు తండా, కంపాసాగర్, బడాయి గడ్డ, అప్పలమ్మగూడెం, జనవరి 4న త్రిపురారం, పెద్ద దేవుల పల్లి, కాపువారి గడెం , బెజ్జికల్, జనవరి 5న రాగడప, మాటూర్, కొణతాల పల్లి, బోర్రాయిపాలెం జనవరి 6న రాజేంద్రనగర్, కుంకుడు చెట్టు తండా, బృందావన పురం, కామరెడ్డిగూడెం గ్రామాల్లో ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజా పాలన కార్యక్రమాల్లో దరఖాస్తులను స్వీకరిస్తారు.

31న జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

హాలియా : ఈనెల 31న సాగర్ నియోజకవర్గంలోని హిల్‌కాలనీ బీసీ బాలుర పాఠశాల్లో నల్లగొండ జిల్లా బాలబాలికల జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోక రావు, కర్తయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో బాలికలు, బాలుర వయస్సు 20ఏళ్ల లోపు ఉండాలని బాలురు 75కేజీలు, బాలికలు 70కేజీల బరువు కలిగి ఉండాలన్నారు. కబడ్డీ పోటీల్లో ఎంపిక బాలబాలికల జట్లు జనవరి 11నుంచి 14వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో జరగనున్న 47వ తెలంగాణ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు పాల్గొంటాయన్నారు. ఈ ఎంపికలో జిల్లాలోని కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొనాలని తెలిపారు.

గ్రామాల్లో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

పెద్దవూర : ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో పెండింగ్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ చెన్ను అనురాధసుందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కూస్‌రెడ్డి విజయాకుమారి, వైస్ ఎంపీపీ వివేక్‌రావు,ఆర్ఐ శ్రీను, సర్పంచ్‌లు లింగయ్య, ప్రభావతిసంజీవరెడ్డి, శంకర్‌నాయక్, కొండయ్య, ఎంపీటీసీలు కృష్ణారావు, శ్రీరాములు, మండల కో-ఆప్షన్ సభ్యుడు బషీర్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనురాధ

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి



పాండురంగారెడ్డి, దిలీప్‌రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

హాలియా : ప్రతి ఒక్కరూ భక్తిభావంతో కలిగి ఉండి సన్మార్గంలో పయనించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలంలోని పంగవానికుంటతండాలో శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, మండలంలోని శ్రీనాథపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్స మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ఆయా ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారావు, కాలం శేఖర్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ముస్తాఫా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

మిర్యాలగూడ అర్బన్ : కార్మికులు, కర్షకులు, కష్టజీవుల కోసం నిరంతరం పరితపించేది ఎర్రజెండా మాత్రమేనని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాఉద్యమాలు నిర్మించాలని ఎంసీపీఐ యూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఎంసీపీఐ యూ జిల్లా జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమించే ఎంసీపీఐయూ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, నాయకులు కాశి, ఆమని పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

మిర్యాలగూడ : కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలను దామరచర్ల మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, నాయకులు అల్లం నాగరాజు, నరసింహారెడ్డి, జీడయ్య యాదవ్, సయ్యద్‌ఖాదర్, మహమ్మద్ సద్దాం, కృష్ణ, గోపాల్, కొమ్ము దాసు, సందాల శంబయ్య, గాంధీ, కొండా లక్ష్మణ్, మామిడి మల్లయ్య, భిక్షంచారి, గుంజ రామయ్య, కుర్ర నాగరాజు, రామకృష్ణ, చెన్న కేశవ తదితరులు పాల్గొన్నారు.



హాలియా : కాంగ్రెస్ జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

హాలియా : కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భవ దినోత్సవాన్ని గురువారం హాలియా పట్టణంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేసి పలువురికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, ఓబీసీ అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబు, నాయకులు ఉన్నారు.

త్రిపురారం : కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి జానయ్య, నరేష్, వెంకట్ రెడ్డి, హుస్సేన్, నర్సిరెడ్డి, పీటీ రవి, బాలకృష్ణ, పద్మ, విద్యాసాగర్, శ్రీనివాస్, సాంబయ్య, శ్యాం సుందర్ రెడ్డి పార్టీ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, నాయకులు పెద్దిరెడ్డి, లాలు నాయక్, మునినాయక్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, బాలు, భద్రి, సాలయ్య, జవహర్, నాగేష్, జబ్బార్, రాజు, శ్రీను, శర్మన్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరిగౌడ్, యూత్ అధ్యక్షుడు మురళీయాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సతీష్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



త్రిపురారం : కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



తిరుమలగిరి : జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు